**విలేకరులు కావలేను**

తెలంగాణ రాష్ట్రంలో
మండల రిపోర్టర్లు, జిల్లా బ్యూరోలు,
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు గా
పనిచేయుటకు ఉత్సాహవంతులైన
రిపోర్టర్లు కావలేను

**వివరాలకు సంప్రదించండి**
**8185853985**



# నేటి ప్రజావాణి

ప్రతి క్షణం ప్రజాహితం

తెలుగు దినపత్రిక






హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 338 | పేజీలు : 4 | ఎడిటర్ : కొమ్ము కార్తీక్ | ఆదివారం,నవంబర్30,2025 | వెల : 4/-




**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో మండల రిపోర్టర్లు, జిల్లా బ్యూరోలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు గా పనిచేయుటకు ఉత్సాహవంతులైన రిపోర్టర్లు కావలెను

వివరాలకు సంప్రదించండి
8185853985



# నేటి ప్రజావాణి

ప్రతి క్షణం ప్రజాహితం

తెలుగు దినపత్రిక




నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు అదే జనం కోసం జీవిస్తే జన హృదయాల్లో నిలిచిపోతావ్

డాక్టర్ బిఆర్ అంబేద్కర్


హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 338 | పేజీలు : 4 | ఎడిటర్ : కొమ్ము కార్తీక్ | ఆదివారం,నవంబర్30,2025 | వెల : 4/-


# గోడకు వేలాడదీసిన తుపాకీ కూడా సైలెంట్‌గానే ఉంటుంది

- కేసీఆర్ ఏడాదిన్నరగా బయటకు రావడం లేదని అంటున్నారన్న కేటీఆర్
- నాయకుడు ఎప్పటికైనా నాయకుడే అన్న కేటీఆర్
- కేసీఆర్ బయటకు రావడం లేదన్న కాంగ్రెస్ విమర్శలపై కేటీఆర్ స్పందన
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

**హైదరాబాద్,నవంబర్29**

మాజీ ముఖ్యమంత్రి, తమ పార్టీ అధినేత కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు రావడం లేదని కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కేసీఆర్ ఏడాదిన్నరగా బయటకు రావడం లేదని అంటున్నారని, గోడకు వేలాడదీసిన తుపాకీ కూడా సైలెంట్‌గానే ఉంటుందని గుర్తుంచుకోవాలని అన్నారు. నాయకుడు ఎప్పటికైనా నాయకుడేనని కేటీఆర్



వ్యాఖ్యానించారు.పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి వస్తే అప్పుడు అసలు విషయం తెలుస్తుందని అన్నారు.

# హైదరాబాద్‌లో మరో రెండు ఇందిరమ్మ క్యాంటీన్లు..

- హైదరాబాద్‌లో రెండు కొత్త ఇందిరమ్మ క్యాంటీన్ల ప్రారంభం
- కార్మికులతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
- మరిన్ని క్యాంటీన్లను విస్తరించాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఆదేశం



నగరంలో ఉపాధి కోసం వచ్చే పేద కార్మికుల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ క్యాంటీన్లను విస్తరిస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం కవాడిగూడ కల్పన థియేటర్ వద్ద, బాగ్‌లింగంపల్లిలోను ఏర్పాటు చేసిన రెండు కొత్త క్యాంటీన్లను నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ క్యాంటీన్లను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో నగరవ్యాప్తంగా మరిన్ని ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు.

## వరంగల్ విమానాశ్రయ పనులు వేగవంతం చేయాలి

- వరంగల్ రైల్వే స్టేషన్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించిన కిషన్ రెడ్డి
- భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి
- హైదరాబాద్ నుంచి వరంగల్‌కు వందే భారత్ రైల్లో ప్రయాణించిన కేంద్రమంత్రి



**హైదరాబాద్,నవంబర్29,**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ నుండి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించి వరంగల్ చేరుకున్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం రైల్వే స్టేషన్ క్యాంటీన్‌లో 'చాయ్ పే' చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ నగరంలోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు.నగరంలో పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.



## హైదరాబాద్‌లో భారీ సైబర్ మోసం

- ఏకంగా రూ. 14 కోట్లు పోగొట్టుకున్న వైద్యుడు
- రాష్ట్రంలోనే అతిపెద్ద వ్యక్తిగత సైబర్ మోసంగా గుర్తింపు

ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న మోసాలు ఏ స్థాయిలో ఉన్నాయో చాటిచెప్పే సంచలన ఉదంతం హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చింది. నకిలీ షేర్ ట్రేడింగ్‌ను నమ్మి ఓ వైద్యుడు ఏకంగా రూ. 14.61 కోట్లు పోగొట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒకే సైబర్ మోసంలో ఓ వ్యక్తి ఇంత భారీ మొత్తంలో నష్టపోవడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

## శ్రీలంకలో 'దిత్వా' తుపాను బీభత్సం

- భారీ వర్షాలు, వరదలకు 123 మంది మృతి.. 130 మంది గల్లంతు
- 44 వేల మందికి పైగా నిరాశ్రయులు.. కొనసాగుతున్న సహాయక చర్యలు



శ్రీలంకను 'దిత్వా' తుపాను అతలాకుతలం చేసింది. ఈ తుపాను కారణంగా సంభవించిన భారీ వర్షాలు, వరదలతో ఇప్పటివరకు 123 మంది మరణించగా, మరో 130 మంది గల్లంతయ్యారని విపత్తు నిర్వహణ కేంద్రం వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ఇళ్లు ధ్వంసం కావడంతో సుమారు 43,995 మందిని ప్రభుత్వ పునరావాస కేంద్రాలకు తరలించినట్లు డీఎంసీ డైరెక్టర్ జనరల్ సంపత్ కొటువెగోడ తెలిపారు.

## టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో మరో 11 మంది పాత్ర

- కేసు విచారణను వేగవంతం చేసిన సిట్ అధికారులు
- తొలుత 15 మందిని, తర్వాత మరో 9 మందిని..
- తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేర్చిన సిట్

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కు కల్తీ నెయ్యి సరఫరా చేసిన కేసు విచారణను స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) వేగవంతం చేసింది. ఈ కేసులో తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేర్చింది. ఈ మేరకు నెల్లూరు ఏసీబీ కోర్టులో సిట్ మెమో దాఖలు చేసింది. కల్తీ నెయ్యి వ్యవహారాన్ని ప్రభుత్వం సిట్ కు అప్పగించిన విషయం విదితమే.ఈ కేసులో తొలుత 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొంది.ప్రస్తుతం ఈ కేసులో మొత్తం 35 మందిపై కేసు నమోదు చేసి, పది మందిని అరెస్టు చేసింది.

# కాళేశ్వరం కాంగ్రెస్‌కు శాపం.. తెలంగాణకు వరం

- తెలంగాణకు కాంగ్రెస్ విలన్
- కేసీఆర్ దీక్ష స్ఫూర్తితోనే పోరాటం
- మేడిగడ్డను బాంబులు పెట్టి పేల్చే ప్రయత్నం
- కేసీఆర్ పేరు లేకుండా రేవంత్ ప్రసంగం లేదు
- గోడకున్న తుపాకీ సైలెంట్ గా ఉంటుంది.. పేలితే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,నవంబర్29,**

కేసీఆర్ స్ఫూర్తితో పోరాడతామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణకు మొదట్నుంచీ కాంగ్రెస్ విలన్ అన్నారు. కేసీఆర్ ఏడాదిన్నరగా బయటకు రావట్లేదని అంటున్నారు. గోడకు వేలాడదీసిన తుపాకీ కూడా సైలెంట్ గా ఉంటుంది.. కానీ బయటకు వచ్చినప్పుడు ఎలా పేలుతుందో తెలుస్తోందన్నారు. ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి.. కేసీఆర్ పేరు లేకుండా ఒక్క ప్రసంగం చేశారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. నాయకుడు ఎప్పటికైనా నాయకుడే.. అర్భకుడు ఎప్పటికైనా అర్భకుడే అన్నారు.పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి వస్తే అసలు సంగతి తెలుస్తోందన్నారు. కాంగ్రెస్ తెలంగాణ తల్లిని అవమానించే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ తల్లిని తీసి కాంగ్రెస్ తల్లిని పెట్టారని ఆరోపించారు. తెలంగాణ తల్లి స్థానంలో రాహుల్ గాంధీ తండ్రిని పెట్టారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కాంగ్రెస్ కు శాపం కావచ్చు అన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణకు మాత్రం వరం అన్నారు.



## నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

- ఫిర్యాదులపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్న సజ్జనార్
- డ్రగ్స్, ఆన్‌లైన్ గేమింగ్‌పై ఉక్కుపాదం మోపాలని ఆదేశం
- మహిళలు, బాధితుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సిబ్బందికి దిశానిర్దేశం

విధి నిర్వహణలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని, సస్పెన్షన్ వేటు వేయడానికి కూడా వెనుకాడబోమని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సిబ్బందిని గట్టిగా హెచ్చరించారు. పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటేనే సమాజంలో అసాంఘిక శక్తులు అదుపులో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. కమిషనరేట్‌లో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో ఆయన అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు.




## ముగిసిన మొదటి విడత నామినేషన్లు

- మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్ల స్వీకరణ
- వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు

**హైదరాబాద్,నవంబర్29,**

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల మొదటి దశకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ గడువు ఈరోజు సాయంత్రంతో ముగిసింది. మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు నామినేషన్లు స్వీకరించారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన ఉంటుందని, అదే రోజు చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. సోమవారం అప్పీలు స్వీకరణ, డిసెంబర్ 2న అప్పీళ్ల పరిష్కారం ఉంటుందని పేర్కొన్నారు.డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుందిఅదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తారు. వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతాయని అధికారులు తెలిపారు.

# వేడుకలో వీఐపీలకు జింక మాంసమా?





**-పార్క్ లో జింకల పై కాల్పుల కలకలం**
**- విచారణ చేపట్టిన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు**
**- మీడియాకు వివరాలు వెల్లడించేందుకు విముఖత**

సత్తుపల్లి,ఆర్ సి,నవంబర్29(నేటి ప్రజావాణి)న్యూస్:

సత్తుపల్లి పట్టణ పరిధిలో వేంసూరు రోడ్డు నందు గల సుమారు 375. ఎకరాల విస్తీర్ణం లో పర్యావరణ సమతుల్యత కు, స్థానిక ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు ఏర్పాటుచేసిన నీలాద్రి అర్బన్ పార్క్ లో ఉన్న జింకలు వరుసగా వీధి కుక్కల బారిన పడి మృతి చెందటం తో పాటు ఇటీవల సత్తుపల్లి అర్బన్ పార్కులోకి అగంతుకులు తరబడి గంతోని జింకలను కాల్చినట్లు పత్రికలు మీడియా ఛానల్లో ప్రచారం జరగడంతో వన్యప్రాణి ప్రేమికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సత్తుపల్లి ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం వల్లే వరుస జింకలు వీధి కుక్కల బారిన పడుతున్నాయని దీనికి తోడు ఇటీవల ఓ వేడుకకు అర్బన్ పార్క్ లో ఉన్న జింకలను గన్ తో కాల్చి వేడుకకు విచ్చేసిన విఐపిలకు వడ్డించారనే జిల్లా ఫారెస్ట్ అధికారికి ఫిర్యాదులు అందగా ఫిర్యాదులపై విచారణ నిమిత్తం జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులను విచారణ నిమిత్తం నీలాద్రి అర్బన్ పార్కు ను సందర్శించి విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఆ వార్త తో పర్యావరణ జంతు ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## విచారణ చేపట్టిన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు...

సత్తుపల్లి నీలాద్రి అర్బన్ పార్క్ నందు ఉన్న జింకల పై గన్ తో కాల్చి చంపారని దీనికి స్థానికంగా ఉన్న ఫారెస్ట్ అధికారుల సహాయ సహకారంతో జింకలపై కాల్పులు జరిపారని ఫిర్యాదు అందగా జిల్లా ఫారెస్ట్ అధికారి విచారణ అధికారులుగా టాస్కోర్స్ అధికారులను సత్తుపల్లికి పంపి వివరాలకు సేకరిస్తున్నారు. జిల్లా నుంచి సత్తుపల్లికి విచ్చేసిన టార్క్ ఫోర్స్ అధికారులు నీలాద్రి అర్బన్ పార్కు లో పలు ప్రాంతాలను సందర్శించి పలు వివరాలను సేకరించారు. స్థానికంగా ఉన్న రేంజ్ లో ఆఫీసర్ బీట్ ఆఫీసర్ నుంచి వివరాలు సేకరించి పలు ప్రాంతాలలో పర్యటించారు. వన్యప్రాణులకు రక్షణగా ఉండవలసిన కొందరు ఫారెస్ట్ అధికారులు జింకల వేటకు సహాయ సహకారాలు అందించడం పై వన్య ప్రాణ ప్రేమికుల నుంచి సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కంచె చేను మేసిన సామెతగా ఉందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు జింకల మృతిపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ చేపట్టి అగంతకులకు సహకరించిన అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వన్య ప్రాణ ప్రేమికులు, స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

## మీడియాకు వివరాలు వెల్లడించేందుకు జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు విముఖత..

శనివారం సత్తుపల్లి నీలాద్రి అర్బన్ పార్కు విచారణ నిమిత్తం జిల్లా ఫారెస్ట్ టాస్కోర్స్ అధికారులు సందర్శన సమయంలో మీడియాకు సంఘటన స్థలాలకు వెళ్లేందుకు మీడియాకు అనుమతించకపోవడం పై మీడియా ప్రతినిధులు సదరు అధికారిని ప్రశ్నించగా జరిగిన సంఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపిన తర్వాత మీడియాకు వివరాలు వెల్లడిస్తామని, సంఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు జరుపుతున్నామని దర్యాప్తు పూర్తయిన వెంటనే వివరాలు వెల్లడిస్తామని ఓ అధికారి తెలిపారు.

# పార్వతమ్మ గూడెం గ్రామ సర్పంచి ఎదల పూలమ్మ ఏకగ్రీవంగా ఎన్నిక



నెల్లికుదురు నేటిప్రజావాణి: నెల్లికుదురు మండలం పార్వతమ్మ గూడెం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలపరిచిన ఏదేళ్ల పూలమ్మ ఆ గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి సర్పంచ్ పదవిని కట్టబెట్టడం జరిగింది. కాంగ్రెస్ అభ్యర్థి ఎద పులమ్మ మాట్లాడుతూ పార్వతమ్మ గూడెం గ్రామ సర్పంచిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేయడానికి ఈ అవకాశం కల్పించిన గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

# మర్లపాడు లో వాహనదారులకు అవగాహన సదస్సు"



వేంసూరు,నవంబర్29(నేటి ప్రజావాణి)న్యూస్:

వాహనదారులు డ్రైవింగ్ సమయంలో హెల్మెట్లు,సీటు బెల్ట్ లు తప్పనిసరిగా వాడాలని అవే రక్షణకవచాలుగా ఉంటాయని వేంసూరు పోలీస్ ఎస్ఐ కవిత తెలిపారు.శనివారం మండల పరిధిలోని మర్లపాడు గ్రామ చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు,బైకిస్టులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కవిత అవగాహన సదస్సు జరిపారు.వేగ పరిమితులకు లోబడి వాహనాలు నడపాలని,నడిపే సమయంలో ఫోన్ మాట్లాడవద్దని హెచ్చరించారు.అలా చేస్తే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవన్నారు.ఏఎస్ఐ జయరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో ఘనంగా దీక్షా దివాస్

**- కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాజీ మంత్రి మల్లారెడ్డి,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.**

మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ నవంబర్ 29, నేటి ప్రజావాణి

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన దీక్షా దివాస్ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి, అమరవీరుల స్తూపానికి పుష్పాంజలి ఘటించి అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.మాజీ మంత్రి మల్లారెడ్డి, మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం కేసీఆర్ ఇదే రోజు 2009 నవంబర్ 29న తాను సచ్చినా తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తానని ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని తన చావును సైతం లెక్కచేయకుండా నీళ్ల,నిధులు, నియామకల కోసం తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి పరచడం కోసం ఆంధ్ర వలస వాదులపై అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విరామం ఎరగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా యోధుడుగా పేరు పొందారన్నారు. నేటి తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాలు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి రాష్ట్రంలోని గోదావరి నది ప్రవాహాన్ని వొడిసిపట్టి కాళేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టులను నిర్మించి బీడు భూములను సైతం పచ్చని పొలాలుగా మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందని, మిషన్ కాకతీయ ద్వారా చెరువులను నింపి సస్యశ్యామలం చేసి పంటలకు అందించిన అపర భగీరధుడుగా కేసీఆర్



చరిత్రలో నిలిచిపోయారని, గడిచిన10 ఏండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని మాజీ మంత్రి మల్లారెడ్డి, కొనియాడారు. నాడు తెలంగాణ కోసం కేసీఆర్ గారి స్ఫూర్తితో పీర్జాదిగూడలో అనేకమంది ఉద్యమంలో ఉవ్వెత్తున పాల్గొని అనేక కార్యక్రమాలను చేసి లాటి చార్జీలకు,కేసులకు భయపడకుండా ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరు మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్



అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, జావిద్ ఖాన్, బాలరాజు,యాసరం శ్రీనివాస్,కిరణ్ గౌడ్,ప్రవీణ్ రెడ్డి,శ్రీనివాస్, జోగి రెడ్డి,శంకర్ గౌడ్,శ్రీరాములు గౌడ్,ప్రసాద్,మల్లం వెంకటేష్ గౌడ్, కూరెళ్ళ ఉపేందర్,రాధాకృష్ణన్ రావు,జగన్ రెడ్డి,నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,సతీష్ రెడ్డి, బుల్లెట్ శంకర్, శ్రీను, అశోక్ రెడ్డి,సోమేష్ గౌడ్, లింగారెడ్డి,అమర్ పటేల్, కృష్ణమూర్తి అంజయ్య నాగిరెడ్డి లక్ష్మీనారాయణ,శివరాజ్,అశోక్ రెడ్డి, సమ్మయ్య, కిరణ్ గౌడ్,ఉద్యమ గాయాలు మానని యోధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కళాకారులు,మహిళలు, యువతీయువకులు గొప్ప ఉత్సాహంతో తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి నారాయణ పాఠశాలలో థాంక్స్ గివింగ్ డే"





**వృద్ధులకు పండ్లు,దుప్పట్లు పంపిణీ"**

సత్తుపల్లి,ఆర్ సి,నవంబర్29(నేటి ప్రజావాణి)న్యూస్:

సత్తుపల్లి కాకర్లపల్లి రోడ్డులో గల నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో థాంక్స్ గివింగ్ డే సందర్భంగా విద్యార్థులందరూ వేంసూరు లో గల మెర్సీ హోమ్ సేవ సంస్థను సందర్శించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ కలిసి అక్కడ ఉన్న వయోవృద్ధులకు పండ్లు, దుప్పట్లు, స్వెటర్స్ మరియు వారికి కావాల్సిన నిత్యవసర వస్తువులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి మాట్లాడుతూ నేటి విద్యార్థులకు చదువుతోపాటు మన చుట్టూ ఉన్న పేదవాళ్లను మరియు అనాధలకు సేవే చేసే దృక్పథాన్ని అలవాటు చేసే దానికి గివింగ్ డే నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని వారికి తోడ్పడినటువంటి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.జగదీష్,ఇతర ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రుగొండ మండల వ్యాప్తంగా పోలింగ్ నామినేషన్ కేంద్రాలను భద్రత ఏర్పాటులను పరిశీలించిన కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్

చంద్రుగొండ ( నేటి ప్రజావాణి) నవంబర్ 29:

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చంద్రుగొండ మండలంలో ఎన్నికల సందడి మొదలైంది. మండల పరిధిలోని చంద్రుగొండ, దామరచర్ల, రావికంపాడు, గానుగపాడు, లో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను శనివారం కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహిమాన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకున్న భద్రతా చర్యలను, బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అలాగే పోలింగ్ నామినేషన్ కేంద్రంలోకి నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు మరో ఇద్దరికి అనుమతి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. డీఎస్పీ వెంట జిల్లా ఎన్నికల సహాయ అధికారి బయ్యారపు అశోక్, జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీ లక్ష్మీ, ఎస్సై శివరామకృష్ణ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.









# తెలంగాణకు కాంగ్రెస్ విలన్

కేసీఆర్ స్ఫూర్తితో పోరాడతామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణకు మొదట్నుంచీ కాంగ్రెస్ విలన్ అన్నారు. కేసీఆర్ ఏడాదిన్నరగా బయటకు రావట్లేదని అంటున్నారు. గోడకు వేలాడదీసిన తుపాకీ కూడా సైలెంట్ గా ఉంటుంది.. కానీ బయటకు వచ్చినప్పుడు ఎలా పేలుతుందో తెలుస్తోందన్నారు. ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి.. కేసీఆర్ పేరు లేకుండా ఒక్క ప్రసంగం చేశారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. నాయకుడు ఎప్పటికైనా నాయకుడే.. అర్భకుడు ఎప్పటికైనా అర్భకుడే అన్నారు.పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి వస్తే అసలు సంగతి తెలుస్తోందన్నారు. కాంగ్రెస్ తెలంగాణ తల్లిని అవమానించే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ తల్లిని తీసి కాంగ్రెస్ తల్లిని పెట్టారని ఆరోపించారు. తెలంగాణ తల్లి స్థానంలో రాహుల్ గాంధీ తండ్రిని పెట్టారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కాంగ్రెస్ కు శాపం కావచ్చు అన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణకు మాత్రం వరం అన్నారు. మేడిగడ్డ ఆనకట్టకు బాంబులు పెట్టి పేల్చే ప్రయత్నం జరిగిందని కేటీఆర్ ఆరోపించారు.తెలంగాణ భవన్‌లో ఘనంగా దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దీక్షా దివస్ కార్యక్రమానికి హాజరయ్యారు. కేటీఆర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి, జయశంకర్ సార్‌కు పూలమాల వేసి నివాళులు అర్పించారు. దీక్షా దివస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమర వీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# సబ్ కలెక్టర్ ఆదేశాలతో పోస్ట్ ఆఫీస్ ముందు

# ఫుట్పాత్ ఆక్రమణల తొలగింపు







**- ఫుట్ పాత్ ఆక్రమణల్లో అధికారుల పాత్ర ఎంత ?**

**- అధికారం ఉందనే ధీమాతో ఆక్రమణలు**

**- తరచూ ప్రమాదాలకు నిలయాలు**

**- ఆక్రమణదారులే మరొకరికి అద్దెకు ఇచ్చి దోపిడీ**

సత్తుపల్లి,ఆర్ సి,నవంబర్29(నేటి ప్రజావాణి )న్యూస్ :

సత్తుపల్లి పట్టణంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఫుట్పాత్ ఆక్రమణలను కల్లూరు ఆర్డీవో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశాల మేరకు సత్తుపల్లి మున్సిపల్ అధికారులు తొలగించారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో సత్తుపల్లి సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ జి.రాజేష్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న అక్రమణల గురించి సత్తుపల్లి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. సంవత్సర కాలంగా మున్సిపల్ అధికారులు ఆక్రమణదారుల ను తొలగించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆర్టిఐ ద్వారా సంబంధిత శాఖల నుండి సమాచారం తీసుకున్న సత్తుపల్లి పోస్టల్ డివిజన్ ఇన్స్పెక్టర్ జి. రాజేష్ ఆధ్వర్యంలో పోస్టల్ సిబ్బందితో కలిసి శనివారం నాడు కల్లూరు ఆర్డీఓ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ను స్వయంగా కలుసుకొని ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఫుట్ పాత్ ఆక్రమణలను వెంటనే తొలగించవలసిందిగా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఫుట్ పాత్ లు ఆక్రమించుకుని వ్యాపారం చేసుకునే కొందరిని తొలగించి మరి కొందరి పట్ల మెతక వైఖరి చూపడం ఏమిటి అని సత్తుపల్లి పట్టణంలో తొలగించబడిన చిరువ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆక్రమణదారుల్లో కొందరు పట్టణానికి చెందిన విలేకరులు కూడా ఉన్నారు అని చర్చించుకుంటున్నారు.పంచాయతీ, గ్రామపంచాయతీ, నగర పంచాయతీ స్థాయి నుండి నేడు మున్సిపాలిటీగా కొనసాగుతున్న సత్తుపల్లి పట్టణంలో ఫుట్పాత్ ల ఆక్రమణల పరంపర కొనసాగుతూనే ఉంది. ఉదాహరణకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ కి ఇరువైపులా ఆర్టీసీ కాంప్లెక్స్ లను నిర్మించి టెండర్ ప్రాతిపదికన అద్దెల కు ఇవ్వడం జరిగింది. దానిని వారే మళ్లీ రెన్యువల్ చేయించుకుని కొనసాగుతున్నారు. అందులో తప్పిదం ఏమీ లేదు. కానీ అద్దెల కు తీసుకున్న వ్యాపారస్తులు ఒక అడుగు ముందుకు వేసి ఫుట్పాత్ లపై ఆయా చిరు వ్యాపారస్తులకు నెలకు ఇంత అని ఒప్పందం కుదుర్చుకుని దుకాణదారులు చెల్లించే నెలసరి అద్దె ఫుట్పాత్ వ్యాపారస్తుల నుంచి వస్తున్న అద్దెల నుంచే కావడం గమనార్హం. పంచాయతీ గా ఉన్న సత్తుపల్లిలో దివంగత సర్పంచ్ కోటగిరి మురళి కృష్ణారావు ఉన్న సమయంలో ఆక్రమణలు లేవని చేప్పటంలో అతిశయోక్తి లేదు. కాలక్రమేణా ఫుట్ పాత్ ఆక్రమణలు అవినీతి అంతులేకుండా పోయిందనేది ప్రజల అభిప్రాయం. పాదచారులు నడవడానికి వినియోగించడాని కి దోహద పడవలసిన ఫుట్పాత్లపై పాదచారులు కొందరు గొడవలకు దిగిన సందర్భాలు లేకపోలేదు. పట్టణంలోని వెంగళరావు నగర్ కాలనీ నుంచి హనుమాన్ నగర్ బ్రిడ్జి వరకు ఫుట్పాత్లపై వ్యాపారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఫుట్ పాత్ లపై వ్యాపారం అంటే చిరు వ్యాపారులు సంపన్నులు కాదు. బడుగు బలహీన వెనుకబడిన వర్గాల పేద మధ్యతరగతి వారు అధికంగా ఉన్నారు. నియోజకవర్గానికి కేంద్రం కనుక వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వస్తూపోతూ కొనుగోలు చేస్తుంటారు.స్థానిక బస్టాండ్ సెంటర్ బాలాజీ థియేటర్ సెంటర్ రింగ్ సెంటర్ లోని కొంతమంది చిరువ్యాపారుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన సంఘటనలు లేకపోలేదు. ఇక పోతే ఇటీవల కాలంలో ఫుట్పాత్లపై నిర్వహిస్తున్న ఇడ్లీ బండి వద్ద టిఫిన్ తీసుకెళ్తూ నాసిరకం తో నిర్మించిన డివైడర్ అంచు పగిలి ఒక వ్యక్తి లారీ క్రిందపడి విగత జీవుడై న సంగతి తెలిసిందే. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో బయటి ప్రపంచానికి తెలియని సంఘటనలు కోకొల్లలు. ఇవన్నీ సంబంధిత మున్సిపాలిటీ అధికారులు కనుసన్నల్లోనే జరుగుతున్నాయని ప్రచారం లేకపోలేదు.ఇదిలా ఉండగా కేవలం ఇందులో ఒక మునిసిపాలిటీ అధికారులనే పాత్రధారులుగా చెప్పటం సరికాదు మరి నగరం నడిబొడ్డున ఇంత జరుగుతున్నా సంబంధిత ఆర్ అండ్ బి అధికారుల మౌనం వెనుక మతలబు ఏంటని పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు.పురపాలక సంఘం ఆర్ అండ్ బి మరియు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఇదంతా జరుగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అందుకే సంబంధిత అధికారులు అధికార యంత్రాంగం దృష్టి సారించి జరిగిన ఘటనలను మరచి ముమ్మందు తీసుకోవాల్సిన వాటిపై దృష్టి సారించాలని ప్రజలు విశ్లేషకులు పరిశీలకులుఅభిప్రాయపడుతున్నారు. లేనిచో ముమ్మందు జరుగు మరెన్నో పరిణామాలకు పై వారందరితో పాటు పాలకులు సైతం బాధ్యత వహించాల్సి వస్తుంది.

# ఎన్టీపీసీతో ఒప్పందం చేసుకోకుండా హడావుడి ఎందుకు..?

హైదరాబాద్: రెండేళ్లైనా విద్యుత్ శాఖపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి ఏమాత్రం అవగాహన రాలేదని బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు శనివారం పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కమీషన్లపై ఉన్న శ్రద్ధ పాలసీలపై లేదని, 2400 మోగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ పై హడావుడిగా ఎందుకు వెళ్తున్నారని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. థర్మల్ పవర్ ప్లాంట్ పై మంత్రివర్గ నిర్ణయం ఆగమేఘాల మీద ఎందుకు..?, ఎన్టీపీసీతో ఒప్పందం చేసుకోకుండా హడావుడి ఎందుకు..? అని ప్రశ్నించారు. రూ.50 వేల కోట్ల బడా కుంభకోణం కాబట్టే హడావుడి చేస్తున్నారని హరీశ్ రావు తెలిపారు.



# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

లక్షెట్టిపేట టౌన్, :

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు కోరారు. శనివారం మంచిర్యాల నియోజకవర్గంలోని లక్షెట్టిపేటలోని విశ్రాంతి భవన ఆవరణలో దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను, నాయకులను కోరారు. తన ఆరోగ్యం బాగా లేకున్నా కేవలం నియోజకవర్గంలోని సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం వచ్చానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశామని, ప్రజలు వాటిని గుర్తించి అన్ని గ్రామ పంచాయతిలో సర్పంచ్ లుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు.రాష్ట్రంలోనే ఆదర్శం..లక్షెట్టిపేటలో నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాల, కళాశాల తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా హాజీపూర్ మండలంలోని గుడిపేటలో మెడికల్ కళాశాల నిర్మాణం త్వరలోనే పూర్తికానుందన్నారు. ఇక్కడే ఐటీ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని దీనివల్ల ఈ ప్రాంతంలోని రెండు వేల మందికి ఉపాధి ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల్లోని రైతులకు కడెం, గూడెం లిఫ్ట్ తో రెండు పంటలకు నీరు పూర్తి స్థాయిలో అందుతుందని, దీని వల్ల పంటలు బాగా పండుతున్నాయన్నారు. రైతులకు అవసరం అయితే మూడవ పంటకు కూడా నీరు ఇవ్వడానికి కృషి చేస్తానన్నారు. నియోజక వర్గం లోని రైతులు ఎవ్వరు కూడా దొడ్డు వడ్లు పెట్టి నష్ట పోవద్దని, అందరు సన్నరకం వడ్లు పండించాలని కోరారు. ఏది ఏమైనా నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలిచి రాష్ట్రంలో నియోజకవర్గం ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, కాంగ్రెస్ జిల్లా నాయకులు గడ్డం త్రిమూర్తి, లక్షెట్టిపేట మండల అధ్యక్షులు పింగళి రమేష్, పట్టణ అధ్యక్షులు ఆరిఫ్, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతం అశోక్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ చల్ల నాగభూషణం, దండేపల్లి మండల అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన తొలివిడత పంచాయతీ నామినేషన్ల గడువు



హైదరాబాద్: తెలంగాణలో జరుగబోయే తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ గడువు శనివారం ముగిసింది. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 3న తుది గడువు ముగిస్తుందని, తొలి విడతలో 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డుల్లో ఎన్నికలు జరుగుతాయని రాష్ట్ర ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. రేపు నామినేషన్ల పరిశీలన, ఎల్లుండి అప్పీళ్ల స్వీకరణ, డిసెంబర్ 3న పోటీలో ఉన్న తుది అభ్యర్థుల జాబితాను అధికారులు వెల్లడిస్తారు. డిసెంబర్ 11న పోలింగ్, అదేరోజు ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతుంది.రేపట్నుంచి డిసెంబర్ 2 వరకు రెండో విడత ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ, అలాగే 4,333 పంచాయతీలు, 38,350 వార్డుల్లో రెండో విడత ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. డిసెంబర్ 11న మధ్యాహ్నం ఒంటిగంట వరకు తొలి విడత పోలింగ్ జరగనుంది. మధ్యాహ్నం తర్వాత ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తారు. రెండో విడత పంచాయతీ ఎన్నికల ప్రక్రియ రేపటి నుంచి ప్రారంభం కానుంది. డిసెంబర్ 2 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. డిసెంబర్ 6న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తోంది. గత రెండు రోజుల్లో 4,236 సర్పంచ్ పదవులకు 8,198 నామినేషన్లు, 37,440 వార్డు కార్యాలయాలకు 11,502 నామినేషన్లు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

# బకాయిలు కొండంత! ఇచ్చేది గోరంత!!

మన రాష్ట్రంలో ఉన్నత విద్య చదువుతున్న వేలాదిమంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అనేది జీవనాధారం. గత మూడేళ్లుగా స్కాలర్షిప్లు అరకొరగా విడుదల చేయడంతో 14 లక్షల మంది విద్యార్థులలో అధిక భాగం విద్యార్థులు బతుకులు చిద్రమయ్యాయి. వారిపై తీవ్రమైన ఆర్థిక , మానసిక ఒత్తిడి పెరిగిపోతోంది. ఫీజు రీయింబర్స్మెంట్ అనేది భిక్ష కాదు , ఎంతోమంది విద్యార్థులు పోరాడి సాధించుకున్న హక్కు. ప్రభుత్వ అధికార లెక్కల ప్రకారం 2023 నుండి ఇప్పటి వరకు దాదాపుగా 6,800 కోట్ల రూపాయల స్కాలర్షిప్ పెండింగ్ ఉంది. ఈ విష యంలో కూటమి ప్రభుత్వం మరియు గత వైసిపి ప్రభుత్వం ఇద్దరిదీ తప్పు ఉంది. అధికారం నుంచి దిగిపోతున్నాం మాకేంటి అనే ఆలోచనలో వైసీపీ ప్రభుత్వం 3.8 వేల కోట్ల రూపాయలు పెండింగ్ పెడితే , తన యువగళం పాదయాత్రలో విద్యా రంగాన్ని గాడిన పెడతా అని చెప్పిన నారా లోకేష్ గారు నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్టు సంవత్సరం ఆరు నెలల కాలంలో పాత బకాయిలు ఇవ్వకపోగా 3 వేల కోట్ల రూపాయల పెండింగ్ పెట్టారు.డిగ్రీ , ఇంజనీరింగ్ విద్యార్థులకు సాధారణంగా మన రాష్ట్రంలో ఫీజులు లక్షల్లోనే ఉంటున్నాయి. ప్రధానంగా నూతన జాతీయ విద్యా విధానం అమల్లోకి వచ్చాక ఎయిడెడ్, ప్రభుత్వ విద్యా సంస్థలు మూతపడి పెద్ద ఎత్తున కళాశాలలు అన్ని కార్పొరేట్ హస్తాల్లోకి వెళ్లిపోయాయి. కాబట్టి ఈ లక్షల రూపాయల ఫీజు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో అవి చెల్లించలేక అప్పులు చేస్తున్నారు. కొన్ని సార్లు ఈ అప్పులు ప్రైవేటు ఫైనాన్స్ వారి వద్ద మరియు లోన్ ఆప్స్ లో తీసుకోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక వైపు హాస్టల్ ఫీజులుతో పాటు మెస్ బిల్లులు , కళాశాలకు ప్రయాణపు ఖర్చులు , పుస్తకాలు , ఎగ్జామ్ ఫీజులు మారుతున్న సమాజంలో పెరిగిన ధరలతో ఆ ఖర్చులన్నీ వారి కుటుంబానికి మోయలేని భారాన్ని ఇస్తున్నది. అనేక మంది ఆ భారాన్ని భరించలేక చదువు మధ్యలోనే ఆపేసే పరిస్థితి. మా ఊరిలో ప్రతీ ఏడాది ఇంటర్మీడియట్ 50 మంది చదివితే ఉన్నత విద్యకు వచ్చేసరికి 10 మంది కూడా ఉండడం లేదు. దీనికి కారణం చదువుకోలేక కాదు చదువు కొనలేక! కళాశాలల్లో ఫీజులు చెల్లించలేకపోవడంతో ఆ కళాశాలలు పరీక్ష హాల్ టికెట్స్ ఆపేసి విద్యార్థులను రోడ్డు మీద పడేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కూటమి ప్రభుత్వం మీడియా ముందుకు వచ్చి ఎవరూ విద్యార్థులను ఇబ్బంది పెట్టకూడదు అని చెప్తుంది. కానీ ఆ ప్రభుత్వం లోనే భాగస్వాములుగా ఉన్న అశోక గజపతిరాజు గారి మహారాజా కళాశాలలోనే విద్యార్థులపై ఫీజుల కోసం దారుణమైన వేధింపులు జరుగుతున్నాయి. ఇంత కష్టపడి ఉన్నత విద్య పూర్తయిన తరువాత పూర్తి స్థాయి స్కాలర్షిప్ విడుదల కాకపోవడంతో సర్టిఫికెట్స్ ఇవ్వని పరిస్థితి. ఆ సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో ఉద్యోగాల విషయంలో అనేక ఇబ్బందులు గురవుతున్నారు.ఎప్పుడూ లేనంతగా నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విద్యార్థుల నుండి తీవ్ర ఆందోళన చవి చూసింది. ఉన్నత విద్య చదివే వారిలో 72.9% మంది వెనకబడిన తరగతులకు చెందిన వారే. ఆర్థికంగా బలం లేకపోవడంతో వారు పడుతున్న కష్టాలలో నుండి తిరుగుబాటు ప్రారంభం అవుతుంది. గతం ప్రభుత్వ పతనం లో విద్యార్థుల పోరాటాలది ముఖ్యమైన పాత్ర అనేది ఎవరు కాదనలేని సత్యం. రాష్ట్ర వ్యాప్తంగా స్కాలర్షిప్స్ కోసం అనేక సార్లు విద్యార్థులు కలెక్టరేట్ ను ముట్టడించి, తమ గళం విప్పారు. ప్రతీ జిల్లాలో వేలాది మంది ఈ పోరాటాల్లో పాల్గొంటున్నారు. ఈ 16 నెలల కాలంలో విజయనగరం జిల్లాలో ఏడుసార్లు విద్యార్థుల ప్రత్యక్ష ఆందోళనకు దిగడం చూస్తుంటే విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు అర్థమవుతున్నాయి. ఒక విజయనగరం జిల్లానే కాక విశాఖపట్నం, పార్వతిపురం, ఉభయగోదావరి జిల్లాలు , కర్నూలు ,అనంతపురం ,తిరుపతి ఇలా రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ కోసం పోరాటం కొనసాగిస్తున్నారు. సాక్షాత్తు రాష్ట్ర మంత్రులైన గుమ్మడి సంధ్యారాణి గారు కొండపల్లి శ్రీనివాస్ గార్లను విజయనగరం జడ్పీ హాల్లో వేల సంఖ్యలో విద్యార్థులు నిర్బంధించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. జిల్లాలో ఉన్న ఏడుగురు ఎమ్మెల్యేలను, కలెక్టర్ ,ఎంపీలను కూడా ఆ నిర్బంధంలో చిక్కుకున్నారు. ఆందోళన నుంచి తప్పించుకోవడానికి మంత్రివర్గంలో మాట్లాడతామని చెప్పిన ఇద్దరు మంత్రులు మంత్రివర్గ సమావేశంలో పన్నెత్తుమాట కూడా మాట్లాడకపోవడం విడ్డూరం.మన రాష్ట్రంలో ఫీ రీయింబర్స్మెంట్ పథకం పథకం 2002-03 లో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి ఉన్నప్పుడు మొదలైంది. దీనికి ప్రధాన కారణం ఆనాడు ఎస్ఎఫ్ఐతో పాటు పలు విద్యార్థి సంఘాలు చేసిన పోరాటమే. ఇది మొదట ఎస్సి. ఎస్టి, బిసి విద్యార్థుల కోసం ప్రవేశపెట్టారు. ఆ తర్వాత 2007లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఈ పథకాన్ని విస్తరించి, అన్ని సామాజిక వర్గాల విద్యార్థులకు 100% రీయింబర్స్మెంట్ కల్పించారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు వారి కాలేజీ ఫీజులు, పరీక్ష ఫీజులు మొదలైన ఖర్చులను ప్రభుత్వం ద్వారానే భరించటం ద్వారా ఉన్నత విద్యలో విద్యార్థులకు చేయూత అందించడం. ఫీజు భారం వల్ల విద్యార్థులు విద్యను మద్యలోనే నిలిపివేయకుండా చూడటం, సమానంగా విద్య అవకాశాలు పొందేలా చేయడం ఈ పథకం లక్ష్యం. కానీ ఆ లక్ష్యం ఇప్పటివరకు ఏ ప్రభుత్వ హయాంలోనూ నెరవేరలేదు. ఎందుకంటే అప్పటి నుండి ఇప్పటి వరకు ఉన్న ప్రభుత్వాలన్నీ ఎంత సేపు ప్రచారం చేసుకోవడం తప్ప పూర్తిస్థాయిలో అవసరమైన నిధులను విడుదల చేయలేదు.